రైతుభరోసాను వెంటనే విడుదల చేయాలి

డిప్యూటీ తాసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

మక్తల్, నవంబర్ 2 : రైతుల పండించిన పంటలన్నింటికీ మద్దతుధర కల్పించడంతో పాటు రైతుభరోసా నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత ప్రగతిశీల రైతుసంఘం ఆధ్వర్యంలో తాసీల్దార్ కార్యాలయం ఎదుట శనివారం భారీ ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యదర్శి రాజు అధ్యక్షతన రైతుసంఘం జిల్లాఅధ్యక్షుడు భగవంతు జిల్లాఉపాధ్యక్షుడు వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గత ప్రభుత్వ అందించిన మాదిరిగానే ఖరీఫ్, రబీసీజన్ కలిపి వెంటనే రైతుభరోసా రైతుల ఖాతాలో జమ చేయాలన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డిప్యూటీ తాసీల్దార్‌కు అందజేశారు. కార్యక్రమంలో సంఘం మండల కోశాధికారి గోపాల్, అంజి, వెంకటేశ్, అభయ, నరసమ్మ ఉన్నారు.

మత్స్యకారుల అభివృద్ధే లక్ష్యం

పెద్దచెరువులో చేపపిల్లలను వదులుతున్న ఎమ్మెల్యే శ్రీహరి

మక్తల్, నవంబర్ 2 : మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. శనివారం పెద్దచెరువులో సహకార సంఘం సభ్యులతో కలిసి ఎమ్మెల్యే 40వేల చేపలను చెరువులో వదిలారు. అనంతరం వారు మాట్లాడుతూ.. చేపలు పట్టుకునేందుకు 100% సబ్సిడీ ద్వారా చేప పిల్లలను అందిస్తున్నదని పేర్కొన్నారు. మక్తల్ చెరువులో 40వేలు, ఖానాపురంలో 26వేలు, సమద్రంలో 55వేలు, కర్నిచెరువులో 40వేల చేపపిల్లలను వదిలామన్నారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి రెహమాన్, మక్తల్‌సొసైటీ అధ్యక్షుడు వెంకటేశ్, సభ్యులు శ్రీహరి, తిరుపతి పాల్గొన్నారు.

ఫీజ్ రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

మక్తల్, నవంబర్ 2 : ఫీజ్ రీయింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్‌ను వెంటనే విడుదల చేయాలని పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో శనివారం ఎమ్మెల్యే శ్రీహరికి ఆయన నివాసంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు భాస్కర్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్‌ల నిధులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. వెంటనే నిధులను విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి సంధ్య, అజయ్, గణేష్, గోపి ఉన్నారు

కులగణన సర్వేకు సహకరించాలి

జడ్చర్ల, నవంబర్ 2: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన సర్వేకు గ్రామగ్రామాన కాంగ్రెస్ నాయకులు అధికారులకు సహకరించి సర్వేను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి కోరారు. శనివారం మహబూబ్‌నగర్ లో నిర్వహించిన సామాజిక విద్యా,ఆర్థిక ఉపాధి రాజకీయ, కుల సర్వే అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కులగణన సర్వేను నిర్వహిస్తుందని తెలిపారు. రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించి న్యాయం చేస్తుందన్నారు.

రాష్ట్రస్థాయిలో రాణించాలి

గండీడ్, నవంబర్ 2: ఈనెల 3వ తేదీ నుంచి 5వ తేదీ వరకు కామారెడ్డిలో జరిగే రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో రాణించాలని ఖోఖో సంఘం ప్రధాన కార్యదర్శి విలియం, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి శారదబాయి పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని స్టేడియం మైదానంలో ఖోఖో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. రాష్ట్రస్థాయిలో పథకాలు సాధించి జాతీయస్థాయికి ఎంపిక కావాలని ఆకాక్షించారు. కార్యక్రమంలో వేణుగోపాల్, మొగులాల్, భవ్యశ్రీ, తిరుపతమ్మ పాల్గొన్నారు.

వైభవంగా శతాబ్ధి ఉత్సవాలు

జడ్చర్ల, నవంబర్ 2: బాదేపల్లి జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాల శతాబ్ధి ఉత్సవాలు వైభవంగా నిర్వహించాలని పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. బాదేపల్లి ఉన్నత పాఠశాల 1925లో ప్రారంభమైంది. 2025లో వంద సంవత్సరాలు పూర్తిచేసుకుంటున్న సందర్భంగా శతాబ్ధి ఉత్సవాలను నిర్వహించేందుకు శనివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం తోపాటు పూర్వ విద్యార్థులు పాల్గొని శతాబ్ధి ఉత్సవాల నిర్వాహణపై చర్చించారు. శతాబ్ధి ఉత్సవాలను చరిత్రలో నిలిచిపోమయే విధంగా నిర్వహించాలని నిర్ణయించారు. మరోమారు మరింత మంది పూర్వ విద్యార్థులతో ఈనెల 24వ తేదీన సమావేశంకానున్నట్లు హెచ్‌ఎం తెలిపారు.

ఎస్‌జీఎఫ్ క్రీడలకు తరలిన విద్యార్థులు

మక్తల్, నవంబర్ 2 : సంగారెడ్డి జిల్లాలో ఎస్జీఎఫ్ కరాటే స్టేట్‌లెవెల్ సెలక్షన్ పోటీలకు మక్తల్ నుంచి 8మంది విద్యార్థులు పోటీలకు తరలివెళ్లారని డ్రాగన్ చొటాకాన్ కరాటే ట్లేబ్ డు ఇండియా వ్యవస్థాపక అధ్యక్షుడు ఉమర్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లా నుంచి 10మందివిద్యార్థులు తరలివెళ్లారు.

ఏపీజీవీబీ ఆధ్వర్యంలో త్రీకే వాక్‌థాన్

మారథన్‌లో పాల్గొన్న బ్యాంకు సిబ్బంది

మహబూబ్‌నగర్, అక్టోబర్ 2: ప్రభుత్వ వైద్య సేవలో పారదర్శకత సమైక్యతను పెంపొందించే విధంగా ఏపీజీవీబీ రీజినల్ మేనేజర్ రవికిశోర్‌రెడ్డి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శనివారం ఏపీజీవీబీ ఆధ్వర్యంలో ఏనుగొండ నుంచి మెట్టుగడ్డ వరకు పోలీసుల సహకారంతో వాక్‌థాన్ నిర్వహించారు. అనంతరం మెట్టుగడ్డ సెల్ఫీపాయింట్ వద్ద విజిలెన్స్ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో సీనియర్ మేనేజర్ బిజి జేమ్ గోపాల్, సీనియర్ మేనేజర్ ఆపరేషన్స్ రంగస్వామి పాల్గొన్నారు.

ఆనంద్‌గౌడ్‌తోనే పాలమూరులో అశాంతి

- *సొంత వ్యవహారాలకే మాజీ మంత్రిని బద్నాం చేశావ్..*
- *బీఆర్ఎస్ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి*

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

మహబూబ్‌నగర్ అర్బన్, నవంబర్ 2: మహబూబ్‌నగర్‌లో అశాంతి కావడానికి ఆనంద్‌గౌడ్ కారణమని బీఆర్ఎస్ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి ఆరోపంచారు. పార్టీలో రెండుసార్లు కౌన్సిలర్‌గా అవకాశం కల్పించినా.. కాంగ్రెస్‌లో చేరాడన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని న్యూటౌన్ బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ నాపై కేసు పెట్టిందని మున్సిపల్ చైర్మన్ ఆనంగౌడ్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడని విమర్శించాడు. శ్రీనివాస్‌గౌడ్ నామీద ఎలాంటి కేసులు పెట్టలేదని, మా వార్డు సమస్యల్లో భాగంగా పార్టీమారి రూ.80లక్షల రోడ్డు నిర్మించుకున్నానని తెలిపారు. అభివృద్ధి చూసి పార్టీ మారానే తప్పా.. అశాంతి కలిగించలేదన్నారు. అమరేందర్‌రాజు, రాఘవేందర్‌రాజు కుటుంబంపై ఆనంద్‌గౌడ్ దాడి చేసి గాయపరిచారని, అలా చేయకపోయి ఉంటే పాల మూలు ప్రశాంతంగా ఉండేదన్నారు. ఆ కుటుంబంపై మీరు చేసిన దాడితో వారు ఎంత బాధపడ్డారో మాకు తెలుసన్నారు. ఆ కుటుంబంపై దాడి చేసి మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌తో లబ్ధిపొందిన విషయం మరిచిపోయారా అంటూ ఆరోపించారు. ఎదిరలో రెడ్డి సామాజికవర్గంపై దాడి చేసిన మాట వాస్తవం కాదా.. గొడవలు చేసి శ్రీనివాస్‌గౌడ్ సహాయం అడిగిన విషయం మరిచిపోయినట్టున్నారని విమర్శించారు. గొడవకు శ్రీనివాస్‌గౌడ్ ఎలాంటి సంబంధంలేదు.. నీ సొంత వ్యవహారాల కోసమే శ్రీనివాస్ గౌడ్‌ను బద్నాం చేశావంటూ విరుచుకుపడ్డారు. ఇప్పుడు శ్రీనివాస్‌గౌడ్ వెంట ఉన్నవారిపై కేసులు పెడుతూనారని.. కేసులకు భయపడే ప్రసక్తే లేదన్నారు. ఆనంద్‌గౌడ్ చేసిన పనుల వల్లే బీఆర్ఎస్ నష్టపోయిందన్నారు. అనంతరం వర్ధ భాస్కర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం వైపల్యాలపై ప్రశ్నించినందుకు నాపై కేసు పెట్టారని.., కాంగ్రెస్ ప్రభుత్వ వైపల్యాలపై పోస్టు చేస్తే కేసులు ఎందుకు పెడుతూనారో ఆనంద్‌గౌడ్ చెప్పాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో స్వేచ్ఛ, నిర్బంధం, తప్పుడు కేసులు ఉండవని మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి ఇప్పుడేందుకు మాట్లాడడంలేదని ప్రశ్నించారు. ముడా చైర్మన్ లక్ష్మణ్‌గౌడ్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నా పోలీసులు స్పందించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. సాయిలుయాదవ్ మాట్లాడుతూ.. లక్ష్మణ్‌యాదవ్ పదవులు నిలుపుకొనేందుకు ప్రతిపక్ష నాయకులపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, ఇది మంచి పద్ధతి కాదు.. పార్టీని అంటు పెట్టుకుని ఉన్నావ్ కాబటి పార్టీ నీకు పదవి ఇచ్చింది.. దాన్ని కాపాడుకోవడగొట్టే మాటలు మాట్లాడి ఉన్న పదవి ఉడగొట్టుకోకన్నారు. మహబూబ్‌నగర్‌ను బీఆర్ఎస్ అన్నిరంగాల్లో అభివృద్ధి చేసిందని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకా అభివృద్ధి నిలిచిపోయిందన్నారు. బాధ్యత గల పదవీలో ఉన్న లక్ష్మణ్‌యాదవ్.. మీ మాటలు వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు శివరాజ్, కౌన్సిలర్ గణేశ్, రాము, నాయకులు సతీశ్, సత్యంయాదవ్, సుధాకర్, అహ్మదుద్దీన్, ఇమ్రాన్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

దొంగను పట్టించిన రైతులు

మిడిల్, నవంబర్ 2: మండల కేంద్రంలో కేఎల్‌ఐ కాల్వ వద్ద బోర్ మోటర్లు, విద్యుత్ కేబుల్ తీగలు చోరీ చేస్తున్న యువకుడిని రైతులు పట్టుకొని పోలీసులు అప్పగించిన ఘటన శనివారం చోటుచేసుకున్నది. సుమారు రెండు నెలల్లో 10సార్లు దొంగతనాలు జరిగినా పోలీసులు చర్యలు తీసుకోకపోవడం తోనేదుండగులు వరుస దొగతనాలకు పాల్పడుతున్నారని రైతులు ఆరోపించారు. రైతులకు న్యాయం చేయాలని పోలీస్ స్టేషన్ వద్ద శనివారం ఆదోళన చేశారు. చోరీకి పాల్పడ్డ నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. చోరీకి గురైన విద్యుత్ కేబుల్ వైర్లను, మోటార్లను రికవరీ చేసి రైతులకు అందజేయాలని కోరుతూనారు.

పోలీసుల అదుపులో బంగారు వ్యాపారస్తులు

మరికల్, నవంబర్ 2 : ఇటీవల మరికల్ గ్రామంలో జరిగిన బంగారు దొంగతనం కేసులో నిందితులను అదుపులోకి తీసుకొని విచారించారు. కాగా జిల్లా కేంద్రంలోని బంగారు దుకాణాల్లో విక్రయించారని తెలపడంతో శనివారం మరికల్ పోలీసులు జిల్లా కేంద్రంలో బంగారు వ్యాపారస్తులను, నగల తయారు దారులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. ఈ విషయమై పోలీసులు వివరణ కోరగా బంగారు చోరీ కేసులో బంగారు షాపుల యజమానులను తయారీదారులను విచారణ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ప్రమాదవశాత్తు గుడిసె దగ్ధం

భూత్పూర్, నవంబర్ 2: మండలంలోని కప్పెటలో శనివారం ఉదయం బోయ రమేశ్ గుడిసె దగ్ధమైంది. స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన బోయ రంగమ్మ, బోయ రమేశ్ ఇద్దరూ దంపతులు. శిథిలావస్థలో ఉన్న ఇంటిని తొలగించి నూతన గృహం నిర్మించుకునేందుకు పక్కనే ఉన్న స్థలంలో గుడిసె వేసుకొని అందులోనే నివాసముంటున్నారు. శనివారం ఉదయం గుడిసెలో పూజ చేసి దేవుడికి దీపం వెలిగించి పనులకు వెళ్లారు. కొంత సమయానికి గుడిసెలోంచి మంటలు వస్తున్నాయని తెలిసి వచ్చి చూసే సరికి మొత్తం దగ్ధమైనట్లు తెలిపారు. గుడిసెలో ఉన్న రూ.50 నగదుతోపాటు, బట్టలు, వంటసామగ్రి, తినుబండారాలు కాలిపోయినట్లు తెలిపారు. ఈ విషయం తెలిసి వెంటనే ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి స్పందించి బాధితులతో ఫోన్‌లో మాట్లాడారు. ఎమ్మెల్యే ఆదేశానుసారం ఆర్ఐ బాలసుబ్రహ్మణ్యం ఘటనా స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించారు.

ముగ్గురిని రిమాండ్‌కు తరలింపు

కోస్గి, నవంబర్ 2 : గత మూడు రోజుల క్రితం ఓ ఎస్‌బీ కానిస్టేబుల్ హైదరాబాద్‌కోస్గి పీఎస్‌లో కేసు నమోదైంది. దీంతో శనివారం ఆ ముగ్గురిని రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఎస్సై బాల్‌రాజ్ కథనం మేరకు.. బొంరాస్‌పేట్ ఎస్‌బీ కానిస్టే బుల్ కృష్ణ విధి నిర్వహణలో భాగంగా వెళ్తున్న అతనిపై మద్యం మత్తులో సర్దఖాన్‌పేటకు చెందిన ముగ్గురు దాడిచేశారు. దీంతో వారిపై కోస్గి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైయింది. శనివారం మహబూబ్‌నగర్ కోర్టులో ఏ1గా3 మునిగేరి వెంకటయ్య, ఏ2 మునిశేఖర్ చంద్రయ్య, ఏ3గా వెంకటయ్యలను కోర్టుకు తరలించి రిమాండ్‌కు పంపించామని పోలీసులు తెలిపారు.

దొంగతనాలపై అప్రమత్తంగా ఉండాలి

నారాయణపేట, నవంబర్ 2 : ప్రజలు సైబర్ నేరాలు, దొంగతనాలపై అప్రమత్తంగా ఉండాలని సీఐ శివశంకర్ అన్నారు. శనివారం పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద ప్రయాణికులకు సైబర్‌నేరాలు, సీసీ, కెమెరాల వినియోగం, వాహనాలు నడిపే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, ప్రయాణంలో దొంగతనాలపై అప్రమత్తత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్సై వెంకటేశ్వర్లు, ఏఎస్సై బాలయ్య, కానిస్టే బుల్ సంతోష్ పాల్గొన్నారు.

పీయూ అభివృద్ధికి చేయూత
వీపీ శ్రీనివాస్

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, నవంబర్ 2: పీయూ అభివృద్ధికి చేయూతనివ్వాలని వీసీ శ్రీనివాస్ కోరారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన అన్ని యూనివర్సిటీల వీసీతో వీసీల తిరుమల హిల్స్ నివాసంలో మర్యాద పూర్వకంగా శనివారం భేటీ అయ్యారు. సందర్భంగా సీఎం మాట్లాడుతూ యూనివర్సిటీకి మరింత వన్నె తేవాలని వీసీలకు సూచించారు. ముఖ్యమంత్రికి పీయూ వీసీ పుష్పగుచ్ఛం అందించి పీయూలో ఇంజినీరింగ్, లా కళాశాలల ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం తెలిపినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సీతక్కను ఆమె ఛాంబర్‌లో వీసీ కలిసి ట్రైబల్ వెల్ఫేర్ మినిస్టిర్ సీతక్కను కలిసి 2022లో మంజూరైన ఎస్టీ (మహిళలు-పురుషులు) వసతి గృహాల నిర్మాణాలకు అవసర మైన నిధులు కేటాయించాలని కోరారు. కార్యక్రమాల్లో ఓఎస్డీ టూ వీసీ, ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ డా.మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

జిల్లావ్యాప్తంగా 30 పోలీస్‌యాక్ట్ అమలు

నారాయణపేట, నవంబర్ 2 : జిల్లావ్యాప్తంగా ఈనెల 30 వరకు 30 పోలీస్‌యాక్ట్ అమలులో ఉంటుందని ఎస్పీ యోగేశ్‌గౌతమ్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ధర్నాలు, ర్యాలీలు, సమావేశాలు, బహిరంగ సభలు నిర్వహించరాదన్నారు. సోషల్ మీడియాలో అనవసరమైన విషయాలు, మతాలమధ్య చిచ్చుపెట్టే అంశాలను వ్యాప్తి చేసే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు.

పోలీస్ యాక్టుకు ప్రజలు సహకరించాలి

బాలానగర్/రాజాపూర్, నవంబర్ 2: జిల్లాలో శాంతిభద్రతల దృష్ట్యా డిసెంబర్ 1వరకు 30 పోలీస్‌యాక్ట 1861 అమలులో ఉంటుందని ప్రజలు సహకరించాలని బాలానగర్, రాజాపూర్ ఎస్సైలు తిరుపాజీ, రవి కోరారు. ఎస్పీజానకి ఆదేశాలమేరకు జిల్లా అంతటా పోలీస్‌యాక్టు అమలులో ఉంటున్న నేపథ్యంలో డీఎస్పీ, ఇతర పోలీసు ఉన్నతాధికారుల అనుమతి లేకుండా సమావేశాలు నిర్వహించరాదన్నారు.

ఉమ్మడి జిల్లా రైతాంగానికి తీపి కబురు

- **గృహ నిర్మాణానికి మార్టిగేజ్ రుణాల మంజూరు**
- **అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, సుదర్శన్‌గౌడ్**

మహబూబ్‌నగర్, నవంబర్ 2: ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా రైతాంగానికి లబ్ధి చేకూరే పలు అంశాలపై సానుకూల నిర్ణయం తీసుకొని దీపావళి పండుగకు శనివారం తీపి కబురు ప్రకటించడంపై ఉమ్మడి జిల్లా పీఏసీసీఎస్ చైర్మన్ల ఫోరం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మధుసూదన్‌రెడ్డి, సుదర్శన్‌గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. దీపావళి పండుగ పురస్కరించుకొని గత నెల 29న నిర్వహించిన డీసీసీబీ మేనేజింగ్ కమిటీ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గృహ నిర్మాణానికి పట్టణ ప్రాంతంలో రూ.25లక్షల వరకు, గ్రామీణప్రాంతాల్లో రూ.15లక్షల వరకు పొలం మార్టిగేజ్ చేసుకొని రుణమంజూరుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. రోటివేటర్ హార్వెస్టర్, డ్రోన్స్, ట్రాక్టర్లు ఇతరత్రా దీర్ఘకాలిక రుణాలను సొసైటీలకు గానీ, రైతులకు గానీ తక్కువ వడ్డీతో ఇవ్వాలని, ఎకరాకు తరి పొలానికి రూ.8లక్షల వరకు, డ్రై లాండ్‌కు రూ.7లక్షల వరకు రుణం ఇచ్చేందుకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్‌ను పెంచుతూ పాలకవర్గం టీఎస్‌సీఏఈ ఆమోదం కోసం పంపినట్లు పేర్కొన్నారు. డీసీసీబీ నుంచి ఇచ్చే క్యాష్ క్రెడిట్ ద్వారా బంగారు తాకట్టు పెట్టుకునే రుణాన్ని, అలాగే చిరు వ్యాపారాలకు ఇచ్చే రుణాలను ఆయా సొసైటీల ఆర్థిక అర్హత మేరకు మంజూరు చేయాలని పాలకవర్గం సుముఖత వ్యక్తం చేసిందని తెలిపారు. జిల్లాలోని రైతులకు పంట రుణాలు ఇచ్చేందుకు ఇబ్బంది లేదని, దీర్ఘకాలిక రుణాలకు పరిమితి లేకుండా ఎల్‌టీ రుణాలు ఇచ్చే అర్హత పొందిన పీఏసీసీఎస్‌లు ఆయా బ్రాంచీలు ఎంత నిధులు అడిగినా మంజూరు చేసేందుకు డీసీసీబీ తన సంసిద్ధతను వ్యక్తం చేసిందన్నారు.

గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం

ఆటస్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు, పరిశీలకులు

మూసాపేట(అడ్డాకుల), నవంబర్ 2: రాష్ట్రస్థాయి ఆటల పోటీలను గ్రామీణ ప్రాంతాల్లో కూడా నిర్వహించడంతో గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం లభిస్తుందని, ప్రతిభ ఉన్న క్రీడాకారులకు గుర్తింపు లభిస్తుందని రాష్ట్ర కబడ్డీ అండర్-19 ఎస్ ఖోఖో కార్యదర్శి పాపిరెడ్డి, ఎంఈవో కురుమూర్తి అన్నారు. అడ్డాకుల మండలంలో రాచాలలో ఆదివారం నుంచి ప్రారంభకానున్న 68వ ఎస్ ఖోఖో రాష్ట్ర కబడ్డీ పోటీలకు సంబంధించిన క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్నిఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా ఆట స్థలం కూడా సిద్ధం చేసినట్లు తెలిపారు. అండర్-17 బాలికలు, అండర్-19 బాలురకు పోటీలు మూడు రోజులపాటు కొనసాగతాయని తెలిపారు. కార్యక్రమలలో నారాయణపేట అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి, కబడ్డీ సంఘం జిల్లా కార్యదర్శి కురుమూర్తి గౌడ్, రగ్బీ అసోసియేషన్ అధ్యక్షుడు నిరంజన్‌రావు, వినోద్‌కుమార్, ప్రకాశ్ పాల్గొన్నారు.

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షపదవి మైనారిటీలకే ఇవ్వాలి

- **జిల్లా సీనియర్ మైనారిటీ నేత గౌస్ రబ్బానీ**

మాట్లాడుతున్న జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గౌస్ రబ్బానీ

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, నవంబర్ 2: జిల్లా కాంగ్రెస్ అధ్యక్షపదవి ముస్లిం మైనారిటీలకే ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లా సీనియర్ నాయకుడు గౌస్ రబ్బానీ డిమాండ్ చేశారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని డీసీసీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన సామాజిక విద్యా ఆర్థిక ఉపాధి రాజకీయ కుల సర్వే అవగాహన సదస్సులో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ కలలు సాకారం చేయాలంటే అందరికీ సమన్యాయం జరగాలన్నారు. ''ఈ రోజు మాకు కింద మండుతున్నది.. కొంతమంది టీఆర్ఎస్‌లోకి పోయినోళ్లు వచ్చి.. మా ఎమ్మెల్యేల పక్కకు.. లక్ష్మణ్‌యాదవ్, అనితక్క పక్కకు వీళ్లే ముందొచ్చి కూర్చుంటే మాకు మండదా అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ముస్లిం మైనారిటీలను ఉద్దేశించి మాట్లాడుతూ.. ''కలేమాకు నా కొడుకులు క్షమించాలి.. మా వారే కాబట్టి నేనంటున్నానంటూ కలేమాకు నాయకులు ముస్లింలకు నామినేటెడ్ పదవులైనా ఇవ్వాలని జిల్లా అధ్యక్షుడు జీఎంఆర్‌కు 'అన్నా.. ఊర్కొండ మండల ప్రెసిడెంట్ పదవిని యోగ్యుడైన మా ముస్లిం యువకుడు ఉన్నాడు.. అతనికి ఇవ్వాలని కోరినా.. ఇవ్వలేకపోయాడన్నారు. ఈ రోజు రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా మీ ముగ్గురు ఎమ్మెల్యేలు ఎవరినిడిసైడ్ చేస్తే వారే అధ్యక్షుడు అవుతారు కాబట్టి జిల్లా అధ్యక్షుడి పదవిని మైనారిటీలకే ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నానని పేర్కొన్నాడు. ఇతర పార్టీల నుంచి వచ్చిన వారిని గౌరవించాలి కానీ సీట్లు ఇవ్వడం కాదన్నారు. కార్యకర్త యోగ్యతను బట్టి పదవులు ఇవ్వాలన్నారు. జిల్లాలోని ఎమ్మెల్యేల్లో ఎక్కువ మంది రెడ్లే ఉన్నారు.. పాల మూలులో ఉన్న రెండు పదవులు మహబూబ్‌నగర్ నియోజకవర్గం వారే తీసుకున్నారు. పదవులన్నీ మహబూబ్‌నగర్, దేవరకద్ర నియోజకవర్గం వారే తీసుకుంటారా.? జడ్చర్ల నియోజకవర్గానికి పదవులు ఇవ్వకపోతే మా ఎమ్మెల్యే, మేము ఏం చేయాలని ప్రశ్నించారు.

సమావేశం నిర్వహిస్తున్న కలెక్టర్ విజయేందిర బోయి

బ్యాంక్ గ్యారెంటీ, సెక్యూరిటీ డిపాజిట్ తప్పనిసరి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, నవంబర్ 2: ధాన్యం కేటాయింపు చేసేందుకు బ్యాంకు గ్యారంటీ లేదా సెక్యూరిటీ డిపాజిట్ తప్పనిసరి అని కలెక్టర్ విజయేందిర బోయిమిల్లర్లకు సూచించారు. శనివారం కలెక్టరేట్‌లో మిల్లర్లతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. మిల్లులకు బ్యాంకు గ్యారంటీ ఆధారంగా కేటాయింపు జరుగుతుందని, ప్రభుత్వం పాలసీ నిర్ణయించి జీవో 27 ద్వారా ఉత్తర్వులు జారీ చేసిందన్నారుసమావేశంలో అదనపు కలెక్టర్ మోహన్‌రావు, డీఎస్‌వో వెంకటేశ్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుపై వీడియో కాన్ఫరెన్స్

ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జిల్లా అధికారులకు సూచించారు. శనివారం హైదరాబాదులోని సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ధాన్యం నిల్వకు అవసరమైన ఇంటర్మీడియటరీ గోడౌన్‌లను గుర్తించాలన్నారు. రైసు మిల్లుల వద్ద తాలు పేరుతో ఎటువంటి కోతలు విధించడానికి వీలులేదన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ.. జిల్లాలో ధాన్యం నిల్వకు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఇంటర్ మీడియటరీ గోదాం 13,300 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో సిద్ధంగా ఉందన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు శివేంద్రప్రతాప్, మోహన్‌రావు, డీపీఆర్వో శ్రీనివాస్, జిల్లా సహకార అధికారి శంకరాచారి, డీఆర్‌డీవో నర్సింహులు పాల్గొన్నారు.

బ్యాంక్ గ్యారంటీ ఇవ్వాలి

మిల్లర్లతో మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తాపట్నాయక్

నారాయణపేట టౌన్, నవంబర్ 2 : రైస్‌మిల్లర్లు ధాన్యం కొనుగోలులో ప్రభుత్వానికి బ్యాంకు గ్యారెంటీ ఇవ్వాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ ఆదేశించారు. శనివారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో రైస్ మిల్లర్స్ యాజమాన్యం, సంబంధిత శాఖ అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. రైస్ మిల్లర్లు ధాన్యం కొనుగోలుకు బ్యాంకు గ్యారంటీ ఇవ్వాలన్నారు. మిల్లర్లు 10శాతం గ్యారంటీ ఇస్తూ సోమవారం నాటికీ అగ్రిమెంట్లు పూర్తి చేయాలన్నారు. సమావేశంలో మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, కార్యదర్శి భరత్, నారాయణ, జగదీశ్, హరీష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌరసరఫాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నిర్వహించిన వీసీలో కలెక్టర్ సిక్తాపట్నాయక్, ఆర్డీవో రాంచందర